మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 14-10-2025 | సంపుటి : 14 | సంచిక :128 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 14-10-2025 | Volume :14 | Issue:128 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066





## జూబ్లీ హిల్స్
# నామినేషన్లు షురూ..

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే హైదరాబాద్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకుఈరోజు (సోమవారం) నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినే షన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం నుంచి పలువురు నామినేషన్లను దాఖలు చేశారు. ఈ ఉపఎన్నికకు తొలిరోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో రెండు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు కాగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణా పునర్ నిర్మాణ సమితి తరుపున పూస శ్రీనివాస్ నామినేషన్ వేశారు. అలాగే నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ దాఖలు చేశారు. అంతేకాకుండా.. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్‌తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా... తొలిరోజు నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యింది.

**ఆంక్షలు అమలు: ఎన్నికల అధికారి**

కాగా.. ఈరోజు ఉదయం ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలవగా..హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్లు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల వరకు ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. 100 మీటర్ల వరకు ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. 4 వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నారని చెప్పారు. నియోజవర్గ పరిధిలో 45 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని ఎన్నికల అధికారి కర్ణన్ వెల్లడించారు.మరోవైపు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీత పేరునే బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎల్లుండి (ఈనెల 15) తమ అభ్యర్థి మాగంటి సునీతతో నామినేషన్ వేయించాలని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఏఐసీసీ ఖరారు చేసింది. మొత్తం నలుగురు సభ్యుల పేర్లను ఏఐసీసీకి పంపగా.. అందులో నవీన్ యాదవ్‌ను అధిష్టానం ఎంపిక చేసింది. ఇక జూబ్లీహిల్స్ బరిలో బీజేపీ అభ్యర్థి పేరు ఇంకా ఖరారు కాలేదు. ఇప్పటికే ఆరుగురు పేర్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్‌చందర్ రావు ఢిల్లీకి పంపించారు. నేడు లేదా రేపు బీజేపీ అభ్యర్థి పేరును ప్రకటించే అవకాశం ఉంది.

## కాంగ్రెస్‌పై ఎన్నికల సంఘానికి
# కేటీఆర్ ఫిర్యాదు



**హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే హైదరాబాద్)** కాంగ్రెస్ పై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇవాళ(సోమవారం) బీఆర్కే భవన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాలని ప్రస్తావించారు కేటీఆర్. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక లో కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలను కాంగ్రెస్ నేతలు ప్రలోభపెడుతున్నారని, ఓటర్లను భయపెడుతున్నారని ధ్వజమెత్తారు మాజీ మంత్రి కేటీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆక్షేపించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ అవుతోందని అంటుంటే, జూబ్లీహిల్స్‌లో మాత్రం కాంగ్రెస్ నేతలే ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 20 వేల దొంగ ఓట్లని సృష్టించారని ఫైర్ అయ్యారు. ఆధారాలతో సహా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కొవ్వూరి కార్తీక్ పేరుతో మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని.. దీపక్ శర్మ అనే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆరోపించారు మాజీ మంత్రి కేటీఆర్.కింది స్థాయి అధికారులు కాంగ్రెస్‌తో కుమ్మక్కై దొంగ ఓట్లను సృష్టించారని మండిపడ్డారు. దొంగ ఓట్ల పైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కైన కింది స్థాయి అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేలోపు 20 వేల దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# ఫిర్యాదుల అంశం..
## స్పందించిన మంత్రి పొంగులేటి




**ములుగు, అక్టోబర్ 13 (నమస్తే హైదరాబాద్)** తనమీద సహచర మంత్రులు ఎవరూ ఫిర్యాదు చేశారని నమ్మడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తాను అంటే ఏంటో అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. మేడారం ఆలయ మాస్టర్ ప్లాన్‌కి అనుగుణంగా రూ.211 కోట్ల నిధులని తమ ప్రభుత్వం కేటాయించిందని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) ములుగులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో



మాట్లాడారు. మంత్రులు తనమీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏమి ఉందని ప్రశ్నించారు. మంత్రులు సీతక్క కొండా సురేఖ ఇద్దరు మంత్రులు సమ్మక్క - సారక్కలాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. మేడారం ఆలయ రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్‌ని పొరుగు రాష్ట్రాల నుంచి తెప్పిస్తున్నామని వివరించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. శాశ్వత ప్రతిపాదికన పనులు చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. గత మేడారం జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని తెలిపారు. ఈసారి మేడారం జాతరకు భక్తుల సంఖ్య డబుల్ అవుతోందని.. ఇందుకు అనుగుణంగా అంచనాలు వేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# కాకరేపుతున్న బైపోల్.. బీజేపీ అభ్యర్థి ఫిక్స్!

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే హైదరాబాద్)** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాకరేపుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఇక్కడ బైఎలెక్షన్ జరగనుంది. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు సైతం ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకుంది. అటు పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌ను చిత్తు చిత్తుగా ఓడించి 8 పార్లమెంట్ స్థానాల్లో విజయ బావుటా ఎగురవేసింది. మరోవైపు బీజేపీ కూడా ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసి ఆశ్చర్యపోయే విధంగా 8 స్థానాలు గెలుచుకుంది. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో తమ ప్రతాపాన్ని చూపేందుకు ఈ మూడు పార్టీలు రెడీ అవుతున్నాయి. విజయ కాంక్ష కోసం తహతహలాడుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ బై పోల్ లో కూడా గెలిచి మరోమారు తమ సత్తా ఏంటో చూపేందుకు సమాయత్తం అవుతుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి మూటగట్టుకున్న బీఆర్ఎస్.. పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కసరత్తు చేస్తుంది.ఈ తరుణంలోనే బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. జూబ్లీహిల్స్ అభ్యర్థి విషయంలో బీజేపీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ముందుగానే తమ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ భార్య, మాగంటి సునీతను ఎన్నికల బరిలో నిలుపుతున్నట్లు ప్రకటించింది. అటు కాంగ్రెస్ అధిష్టానం సైతం అనేక మార్లు సమాలోచనలు చేసి హస్తం పార్టీ అభ్యర్థిగా




నవీన్ యాదవ్ ను ఎంపిక చేసింది. వీరిద్దరూ తమ ప్రచారాన్ని రోజురోజుకీ ముమ్మరం చేస్తున్నారు. స్థానికులను కలిసి తమకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరుతున్నారు. పోటీ నుంచి తెలుగు దేశం పార్టీ తప్పుకోవటంతో బీజేపీ ఎవరిని బరిలోకి దించుతుందనే చర్చ మొదలైంది. అధిష్టానం పెద్దలలో చర్చలు జరిపి అభ్యర్థి విషయంలో ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ ఈరోజు విడుదల కానుంది. నోటిఫికేషన్ జారీ తర్వాత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. సోమవారం ఉదయం 11 గంటల నుంచి 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉన్నట్లు జల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో సామాజిక సమీకరణాలు, పార్టీ గెలుపు

2లో

# రాహుల్ ఓటు చోరీ వ్యాఖ్యలపై పిల్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ: అక్టోబర్ 13 (నమస్తే హైదరాబాద్)** ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. ఆయన ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌కు సూచించింది. 'పిటిషనర్ తరపు న్యాయవాది వాదన విన్నాం. ప్రజా

2లో

# అంచం తీసుకుంటే చర్యలు తప్పవు

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే హైదరాబాద్)** పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చిచెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రత పోలీసు ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పుకొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి.కేసుల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.



## కాకరేపుతున్న బైపోల్.. బీజేపీ అభ్యర్థి ఫిక్స్!

దృష్ట్యా అభ్యర్థి విషయంలో బీజేపీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ కాషాయ పార్టీ తరఫున ముగ్గురు పేర్లు కేంద్ర కమిటీకీ అందాయి. ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో జూబ్లీహిల్స్ బై పోల్ లో బీజేపీ అభ్యర్థిగా దీపక్‌రెడ్డి పేరును పార్టీ అగ్రనాయకత్వం ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్‌లో పోటీ కోసం దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, మాధవీలత పేర్లతో కూడిన జాబితాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు శనివారమే పార్టీ జాతీయ నాయకత్వానికి అందివ్వగా.. ఈ ముగ్గురి ఎంపికపై చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తొలుత బీజేపీ జూబ్లీహిల్స్ అభ్యర్థిగా దీపక్ రెడ్డి పేరు ఖరారు చేసినా.. చివరి నిమిషంలో ప్రకటించకుండా మరింత చర్చ చేస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో లక్ష మంది ముస్లిం ఓటర్లు ఉన్న నేపథ్యంలో ఎవరికి బరిలోకి దించాలన్న దానిపై కసరత్తు చేశారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో పోటీచేసిన మాధవీలతను పోటీకి దింపితే ఎలా ఉ ంటుంది అనే దానిపై కూడా చర్చించారు. రాష్ట్ర నాయకత్వం నుంచి దీపక్ రెడ్డి సరైన అభ్యర్దిగా సూచన రావటంతో ఈ ఇద్దరిలో ఒకరి పేరును ఈ రోజు బీజేపీ అధికారికంగా ప్రకటన చేయనుంది. దీపక్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ నుంచి బీజేపీ అభ్యర్దిగా పోటీ చేసారు. అయితే ఈ ఎన్నికలో 25,866 ఓట్లు మాత్రమే సాధించారు. బీజేపీ అభ్యర్థి సైతం ఫిక్స్ అవ్వడంతో మూడు ప్రధాన పార్టీలు బై పోల్ ఎన్నికలో నువ్వా నేనా అన్నట్లుగా తలపడనున్నాయి.

## రాహుల్ ఓటు చోరీ వ్యాఖ్యలపై పిల్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

ప్రయోజనాల వ్యాజ్యం కింద దాఖలైన ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు నిరాకరిస్తున్నాం. కావాలనుకుంటే ఈసీఐను పిటిషనర్ ఆశ్రయించవచ్చు' అని ధర్మాసనం పేర్కొంది. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.కాగా, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ పదేపదే విమర్శలు గుప్పిస్తూ వచ్చారు. కొందరు పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం చేకూర్చేందుకే ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో ఓట్ల చోరీ విషయంలో బీజేపీ విజయవంతమైందని, అయితే బీహార్‌లో మాత్రం ఓట్ల చోరీ జరగనీయమన్నారు. అయితే, ఈ ఆరోపణలను బీజేపీ నేతలతో పాటు ఎన్నికల కమిషన్ అధికారులు తోసిపుచ్చారు. రాహుల్ తన ఆరోపణలను తగిన ఆధారాలు చూపిస్తూ అఫిడవిట్‌తో ముందుకు రావాలని ఈసీ సూచించింది.

## గ్యార్వి షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని కూరగాయల మార్కెట్ లో గ్యార్వి షరీఫ్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని అందరి సమక్షంలో జరుపుకునే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, యూసుఫ్, అక్బర్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, అజామ్, అజీమ్, సల్మాన్, మోయస్, శ్రీనివాస్, రాజు, లాల, చిన్న, రవి, ప్రభాకర్ రెడ్డి, షరీఫ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం




**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీ నగర్ కాలనీలో నివసించే కుంజుల అమల (36) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. బిక్షపతి, మధులత, కాలనీ వాసులు, తదితరులు ఉన్నారు.

# కాలనీని మరింతగా అభివృద్ధి చేస్తాం

### అధ్యక్ష కార్యదర్శులు ఎం. నరేష్ గౌడ్, ఆర్. నాగిరెడ్డి

- హోరాహోరీగా సాగిన బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ ప్రత్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన కాలనీ అధ్యక్షులు మునుకుంట్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రావు నాగిరెడ్డి, ట్రెజరర్ మునుకుంట్ల ప్రదీప్ గౌడ్
- ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు, కాలనీ ప్రజలు
- కాలనీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన అధ్యక్ష , కార్యదర్శులు







**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** ప్రజలందరి సహకారంతో శక్తివంచన లేకుండా కాలనీ ని అన్ని విధాలుగా మరింతగా అభివృద్ధి చేస్తామని, కాలనీ సభ్యుల ఐక్యతే ముఖ్యమని, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మునుకుంట్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రావు నాగిరెడ్డి, కోశాధికారి మునుకుంట్ల ప్రదీప్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పీర్జాదిగూడ నగర పరిధిలోని 5వ డివిజన్ బీపీఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ లో అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో కాలనీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా మునుకుంట్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రావు నాగిరెడ్డి, కోశాధికారిగా మునుకుంట్ల ప్రదీప్ గౌడ్ తమ ప్రత్యర్థులపై అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలుపొందారు. గెలుపొందిన కాలనీ కమిటీ సభ్యులను వివిధ పార్టీల నాయకులు కాలనీ ప్రజలు, మహిళలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి పర్వతాపూర్ గ్రామ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. శబరి గార్డెన్ వద్ద బాణాసంచా కాల్చుతూ ఆనందోత్సాహాలతో మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ... కాలనీలో ఐక్యత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రతి ఒక్కరి సహకారంతో పెండింగ్లో ఉన్న అన్ని పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలిపారు. కాలనీలో సీసీ కెమెరాలు, హైమాస్ట్ లైట్లు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నామని అన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. కాలనీలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరం కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఏది ఏమైనా కాలనీ ప్రజల సమిష్టి కృషి పట్టుదల క్రమశిక్షణతో ఎన్నికలు జరిగాయని కాలనీ అడహాక్ సభ్యులందరికీ, ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కమిటీ పదవీకాలం 3 సంవత్సరాలు ఉంటుందని కాలనీని మరింతగా అభివృద్ధి చేయాలని అడహాక్ కమిటీ సభ్యులైన ఎస్. సత్యనారాయణ, చేగూరి కుమార్, సిద్దేశ్వర్, ఎం. సదానందం లు పేర్కొన్నారు. అత్యంత పారదర్శకంగా క్రమశిక్షణతో ఎలాంటి విభేదాలు లేకుండా ఎన్నికలు నిర్వహించిన అడహాక్ కమిటీ సభ్యులను నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రశంసించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మునుకుంట్ల సహదేవ్ గౌడ్, దుబ్బాక వెంకటేష్ గౌడ్, బద్దం మల్లారెడ్డి, దేశగోని శ్రీనివాస్ గౌడ్, జైహింద్ గౌడ్, శ్రీను నాయక్, 5వ డివిజన్
బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మునుకుంట్ల కిరణ్ గౌడ్, చిలుముల అంజిరెడ్డి, మర్రి అంజిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, గూడెం సత్యనారాయణ, 3, 4, 5 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు బొడిగె ఉదయరాజు గౌడ్, యాసారం నగేష్, ముదిగొండ రమేష్, మర్రి జంగారెడ్డి, దుబ్బాక బిక్షపతి, యాసారం వెంకటేష్, మునికుంట్ల సునీల్, రాజీవ్, యాదగిరి, సందీప్, దుబ్బాక వినోద్, విక్రం, సందీప్, రవిచంద్ర, ఎర్ర నరసింహ, బొడిగె సాయి, బొడిగె రాజు, కాలనీ సభ్యులు గోవుల కృష్ణ, ప్రసాద్, నగేష్ గుప్తా, ఎస్. సుధాకర్, ఆర్. వేణు, ఎఫ్. రామకృష్ణ, ఎం వెంకటేష్, జలంధర్ రెడ్డి, రవీందర్, ప్రభాకర్, మన్నే. మహేష్, వివేక్ రెడ్డి, శేఖర్, సుధాకర్, రాజు, మురళి అచ్యుతారావు, కే. రాము, జె రాజేష్, ఇస్మాయిల్, ఎస్. పరమేష్, కాలేరు కృష్ణ, జగన్నాథ్ శర్మ, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు ఆసరా కల్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలు :

### పీఏసీ చైర్మన్ , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరంలా మారాయని పీఏసీ చైర్మన్ , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్,చందానగర్, భారతి నగర్ డివిజన్ లలోని పలువురికి కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 186 మంది లబ్ధిదారులకు రూ. 1,86,21,576/- ఒక కోటి ఎనభై ఆరు లక్షల ఇరవై ఒక వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయల చెక్కులను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%'%పేదింటి ఆడపడుచుల పెండ్లిండ్లకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్నగా మారారన్నారు. ఆడపిల్లల పెండ్లి కోసం తల్లిదండ్రులు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్



పథకాల కింద అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, నాయకులు , కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ వార్డ్ ఆఫీస్ వద్ద రూ. 32 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వరదనీటి కాలువ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలోంచడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరదనీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను పక్కప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో అనిల్ రెడ్డి, లింగం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ పేస్ 2 కి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి : కొత్తగట్టు మల్లయ్య



**తిరుమలగిరి అక్టోబర్ 13 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మండల కేంద్రంలో సామాజిక అఖిలపక్ష నాయకుల సమావేశంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ఎస్సారెస్పీ పేస్ 2 కాలువకి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి గారి పేరును ప్రకటించాలని 1971 వ సంవత్సరం నుండి ఆయన ఈ తుంగతుర్తి అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతానికి త్రాగు సాగునీరు కోసం కచ్చితంగా ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు తేవడమే తన జీవిత ఆశయంగా ఎన్నో పోరాటాలు నడిపినటువంటి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి గారికి ఆ కాలువకు ఆయన పేరు పెట్టడం ఆయనకే కాదు ఈ ప్రాంతానికి సముచిత గౌరవంగా భావిస్తామని ఆయన అన్నారు. అది కాకుండా నిన్న జరిగిన దివంగత మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో గౌరవ ముఖ్యమంత్రి ఎస్సారెస్పీ కాలువకు దామోదర్ రెడ్డి పేరును ప్రకటించడం తీవ్ర మనోవేదనకు గురిచేసిందని దయచేసి ముఖ్యమంత్రి పూర్తి విషయాలను సేకరించి ఇక్కడ జరిగిన ఉద్యమాల వివరాలు తెలుసుకొని ఆ కాలువ ఇక్కడికి రావడానికి బి ఎన్ చేసిన పోరాటం ఇక్కడి ప్రజల ఉక్కు సంకల్పం తెలుసుకొని మరొకసారి పునర్ సమీక్షించి ఎస్సారెస్పీ కాల్వకు బీఎన్ పేరు పెట్టే విధంగా పునర్ ఆలోచన చేయాలని ఇక్కడ అఖిలపక్ష నాయకులు సంపూర్ణ మద్దతుతో డిమాండ్ చేశారు. దామోదర్ రెడ్డి ముఖ్యమంత్రి గౌరవించడంలో అర్థం ఉంది మేమందరం ఆయనకు మద్దతిస్తున్నాం కానీ కాలువ పేరు పెట్టడంలో దామోదర్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు బిఎన్ పేరు ప్రకటించారని గుర్తు చేస్తున్నాము. దయచేసి తుంగతుర్తి నియోజకవర్గం సాయిధరైతంగా పోరాటానికి, ప్రజాస్వామ్య పోరాటాలకు పుట్టిన గడ్డా అని ఇక్కడ ప్రజల మనోభావాలు తీసుకోకుండా పేరును ప్రకటించడం ఇబ్బందికరమైన విషయమని ఇప్పటికైనా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గౌరవ ముఖ్యమంత్రిగా దృష్టికి తీసుకువచ్చి శ్రీరామ్ సాగర్ కాల్వకు బీఎన్ గారి పేరు తప్పకుండా ప్రకటించాలని అది ప్రజల అభిస్థానికి విలువ ఇచ్చినట్టు అవుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ పత్రిక సమావేశంలో సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎల్లంల యాదగిరి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్గుల ప్రభాకర్, ఎం సిపిఐ యు తుంగతుర్తి నియోజకవర్గ కార్యదర్శి నలుగురి రమేష్, జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, సిపిఎం పార్టీ తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు వనం సోమన్న, సామాజిక ఉద్యమ నాయకులు చింతకింది సోమనారాయణ నేత, చేను శ్రీనివాస్,కందుకూరి ప్రవీణ్, ఎండి ఖాసింా , లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**తిరుమలగిరి అక్టోబర్ 13 నమస్తే హైదరాబాద్ ప్రతినిది** తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఉ ద్దేశంతోనే తాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వెలిశాల గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశానని అన్నారు పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాన ని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ వేణు రావు, పిఎసిఎస్ డైరెక్టర్ బానోతు కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, దాచేపల్లి శ్రీనివాస్, గజ్జి లింగయ్య యాదవ్, నాయకులు ఎల్లంల యాకన్న, వగలగాని రమేష్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బై ఎలక్షన్ సందర్భంగా కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. ముఖ్యంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి మహత్తరమైన పథకాల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధిపొందాయని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు 2 సంవత్సరాలు అయినా ఇప్పటివరకు పూర్తి చేసిన దాఖలు లేవని, కల్యాణ లక్ష్మి 1 లక్ష 116 రూపాయల తో పటు తులం బంగారం ఇస్తామని, మహిళలకు 2500 ఇస్తామని, ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, వికలాంగులకు పెన్షన్ 2000 పెంచుతామని 22 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇచ్చింది లేదని, 110 రోజుల్లో ఇస్తామన్న గారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగించడానికి మరియు అభివృద్ధి దిశగా జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ముందుకు నడిపించడానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాగంటి సునీతని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో నాగుల సత్యం, మల్తుంకర్ మహేందర్, గౌస్, ఉమర్, చిట్ల రవీందర్ రెడ్డి, షేక్ రఫీక్, సంజీవరెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్, ఖాసీమ్ ఖాన్, నరేష్, అక్బర్ ఖాన్, మున్నా, యూనుస్, మౌనిక, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



**తిరుమలగిరి అక్టోబర్ 13 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** త్వరలో ప్రారంభించబోయే ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు కోరారు సోమవారం నాడు తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఏపీఎంల సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మద్దతు ధరతో పాటు రైతులకు అందుబాటులో గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు, ధాన్యం పి కేంద్రంలో రైతులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని కోరారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

# పోషణ మాసం ఆరోగ్యం రక్షణే లక్ష్యం

## పోషణ అభియాన్ మాసోత్సవాల పె అవగాహన కలిగించిన అంగన్వాడి టీచర్ రామ తార





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం ధర్మపురం ప్రైమరీ స్కూల్లో పోషణ మాసం ఆరోగ్య రక్షణే లక్ష్యం పై అవగాహన కలిగించిన అంగన్వాడి టీచర్ రామ తార ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాత శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ ముందుకెళ్తుంది. ఇందుకు అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తున్నది. గర్భిణులు బాలింతలు తీసుకోవలసిన ఆహారం ఆరోగ్య సంరక్షణపై ప్రచారం నిర్వహిస్తారు . చిన్నారుల ఎదుగుదల మత శిశు సంరక్షణతో పాటు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ మాసొత్సవాలు నిర్వహించనున్నారు . గ్రామస్థాయిలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం ఈ కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు ప్రణాళికలు రూపకల్పన చేశారు. ఆరోగ్య రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యవంతం చేయడమే దీని ముఖ్య ఉద్దేశం. పోషణ మాసోత్సవాలు విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యచరణ రూపొందించింది. ఈ కార్యక్రమంలో, సందీప్, సోమన్న, పద్మ, కనక లక్ష్మి, యాదమ్మ, తదితరులు, పాల్గొన్నారు,

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి

### –బూత్ స్థాయి ఇన్ ఛార్జ్ ల సమావేశంలో పాల్గొన్న కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో భాగంగా మహబూబ్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి %ు% ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బేల్లయ్య నాయక్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ల అధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎన్నికల బూత్ స్థాయి ఇంచార్జ్ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేయాలని సమావేశంలో తీర్మానించారు. అందుకోసం అవసరమైన కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగన్నారం విజయకుమార్ , డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ-ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా), డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న , తదితరులు పాల్గొన్నారు.



# అన్నారం పెద్ద చెరువు తూమును పరిశీలించి చెరువు పరిరక్షణకు ఆదేశించిన ఎమ్మెల్యే నాగరాజు...





**నమస్తే హైదరాబాద్)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం పెద్ద చెరువు నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరిగి తూము పూర్తిగా మునుకుపోయి, వెనుక ఉన్న పంట పొలాలు నీటితో మునుగుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ నేడు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి తూమును వెంటనే రిపేర్ చేయించి, చెరువుకు సంబంధించిన భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువును పరిరక్షించడం ప్రజలందరి బాధ్యత అని ఎమ్మెల్యే నాగరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు.... ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా బిఆర్ఎస్ యువ నాయకుడు నరసింహ పుట్టినరోజు వేడుకలు



**పోచారం అక్టోబర్ 13 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో టిఆర్ఎస్ యువ నాయకుడు స్వగృహంలో ఘనంగా పుట్టినరోజులు వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పోచారం రాజకీయ నాయకులు, వివిధ కాలనీకి చెందిన ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి నరసింహ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నరసింహ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా వాట్సప్ లో, ఇంటి దగ్గరికి వచ్చి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు.

## గోకిలే నగర్ లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**ఉప్పల్, అక్టోబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ గోఖలే నగర్ లో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ,ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణం పనులు పూర్తయ్యాక దగ్గరుండి ఇంజనీరింగ్ అధికారులు క్యూరింగ్ ను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. రోడ్డు పనులు పూర్తయిన అనంతరం మట్టిని తొలగించి రోడ్డు పక్కనే వేయకుండా ఎత్తివేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఏ.ఈ. సాయికిరణ్,వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ రాథోడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కలియుగ కర్ణుడు జవ్వాది సతీష్ పుట్టినరోజులు వేడుకలు






**నమస్తే హైదరాబాద్ :** కలియుగ కర్ణుడు వంటి సేవా భావం కలిగిన వ్యక్తి, అనతి కాలంలోనే పెదకూరపాడు గ్రామంలో పేద ప్రజలకు అండగా ఉంటూ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామ ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకున్న వ్యక్తిగా, జవ్వాది సతీష్ నిలిచిపోయారని పెదకూరపాడు గ్రామ ప్రజలు సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని ఊరంతా తిరుణాల మహోత్సవము వలే గ్రామంలో ఆయన అభిమానులు జవ్వాది బ్యానర్లతో హోరెత్తించారు. గ్రామానికి చెందిన జవ్వాది ఇండియాలోనే ప్రముఖ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ సంస్థ అధినేతగా సేవలు అందిస్తూ గ్రామంలోని ప్రజలకు తన సంస్థలో ఉపాధి కల్పించి వారికి బతుకుదెరువు కల్పించడమే కాకుండా గర్వం లేకుండా పెదకూరపాడు పేద ప్రజలకు దగ్గరయ్యారు ఆయన పుట్టినరోజు వేడుకలు పెదకూరపాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అభిమానులు నాగేంద్ర యూత్, ముస్లిం యూత్, అంబేద్కర్ యూత్ ఘనంగా సోమవారం జరుపుకున్నారుగ్రామంలో ఆయన చాలా మంది పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించారు రక్తదాన శిబిరాలు, రోగులకు ఫ్రూట్స్, అల్పాహారం తదితర సేవా కార్యక్రమాలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నిర్వహించారు

# రామంతాపూర్ లో ఫిట్నెస్ ఫస్ట్ జిమ్ ను ప్రారంభించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్



**ఉప్పల్, అక్టోబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ రామ్ శంకర్ నగర్ లో ఫిట్నెస్ ఫస్ట్ జిమ్ ను మహమ్మద్ ముస్తాక్ %డ% రాము యాదవ్ కలిసి ఏర్పాటు చేసుకున్న ఫిట్నెస్ ఫస్ట్ జిమ్ ను రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ముఖ్య అతిథి గా విచ్చేసి తన చేతుల మీదుగా జిమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ వ్యాయామం వల్ల ఆరోగ్యాంగా ఉంటారని ఆరోగ్యం అన్ని సంపదల కంటే గొప్పదని, ఆరోగ్యంగా ఉంటే మనిషి ఏదయినా సాధించగలరని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుమంత్, రఘువీర్, మాజహార్ కుమార్, నయీమ్, తోట శంకర్, బబ్లు గౌడ్, మహమ్మద్ చోటు బాయ్, షకీల్ మహమ్మద్, రిజ్వాన్, స్వామి, సూరి, సుధాకర్సుధాకర్, మధు, సాయి గుప్తా, ప్రసాద్, పాండు, అక్రమ్, రియాజ్, బబ్బి జాను, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## సమయానికి రాని డాక్టర్ నిలదీసిన స్థానికులు- దురుసుగా వ్యవహరించిన మెడికల్ ఆఫీసర్

### ౦ డాక్టర్లు సమయపాలన పాటించాలని సూచించిన ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్, అక్టోబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 10:30 వరకు హాస్పిటల్లో డాక్టర్ సమయానికి రాకపోవడంతో స్థానిక కాలనీ వాసి ప్రకాష్ మెడికల్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. మెడికల్ ఆఫీసర్ దురుసుగా మాట్లాడడంతో చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కి విషయం తెలిపారు. వెంటనే అక్కడ ఉన్న డాక్టర్ సుధీర్ రెడ్డి తో మాట్లాడారు. ఈ ఆస్పత్రికి చుట్టుపక్కల నిరుపేదలు వస్తారని డాక్టర్లు సమయపాలన పాటించాలని ఆయన డాక్టర్ కు విజ్ఞప్తి చేశారు. డాక్టర్స్ నెక్స్ట్ టైం రిపీట్ చేయమని అరుణ్ కి నచ్చజెప్పి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో హాస్పిటల్ కి ఏ సహకారం కావాలన్నా ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి తో మాట్లాడి హాస్పిటల్ కి అవసరమైన వసతులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేయిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కిషోర్, సురేష్, కనకయ్య, శ్రీను, నాగేష్, శివ, రాజేష్ కాలనీవాసులు పాల్గొన్నారు



## ఉప్పల్ హిల్స్ లో రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్ నిర్మాణం- పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 13 (నమస్తే హైదరాబాద్):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులు రాక, అభివృద్ధి పనులను చేయకపోవడంతో కాలనీలలో సమస్యలు పెరిగిపోయాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.నాడు మల్కాజ్‌గిరి ఎంపీగా, నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి గారు ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరేమేశ్వర్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నారన్నారు. ఉప్పల్ డివిజన్‌లోనూ అభివృద్ధి పనులు చకచకా వేగంగా జరుగుతున్నాయని కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ లోని ఉప్పల్ హిల్స్ లో రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్, లక్ష్మీ నరసింహ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఉప్పల్ లో రూ.27 కోట్లతో నల్లచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు.
కార్యక్రమంలో డి.ఈ. వెన్నెల గౌడ్ ,ఏ.ఈ. రాజ్ కుమార్ , కాలనీ కాలనీ వాసులు దుర్గం నవీన్ యాదవ్, బాజా అబ్బయ్య ,గోవింద్ ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సల్లా ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్ . మంగ సుధాకర్ యాదవ్,టి శ్రీనివాస్ రెడ్డి అక్కు రవి ,కుమార్ స్వామి మహేందర్ సంజయ్ హుస్సేన్ . కుమార్ . ఎన్ కిట్టు . శేఖర్ . రాములు .బాజా అబ్బయ్య , నర్సింహ గౌడ్ , ఊషయ్య , రాజు చారి, ఎం.అయిలయ్య బాబూరావు,శ్రీనివాస్,సైదులు, కృష్ణ,,రాజ్ కుమార్, చట్టి,రామకృష్ణ ,రమేష్, రాములు ,సోమేష్, గుర్రం రమేష్, నరేందర్.ఎండి హర్షద మాజిద్. రవీందర్ . కొమురయ్య, కె. కుమార్,సిహెచ్ హరీష్ ,దయాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ అధికారి నారాయణరెడ్డి పై సమగ్ర విచారణ జరిపించండి.

### విద్యార్థి సంఘం నాయకులు కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎసిడిఎస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్బి పి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు డిర్ఓ మరియు కలెక్టర్ గారికు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పోతలయ్య, పిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా స్త్రీ శిశువు సంక్షేమ శాఖ లో సీనియర్ అసిస్టెంట్ గా కొన్నేళ్లుగా పాతుకుపోయిన నారాయణ రెడ్డి భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ పలువురు చీదరించుకునే విదంగా చేస్తున్నారన్నారు. వన్ స్టాఫ్ సెంటర్ నియామకాల్లోను ఎక్సపీరియెన్స్ సర్టిఫికెట్ ను సృష్టించారని, నకిలీ సర్టిఫికెట్ ను సృష్టించి ఒక్కొక్కరి ద్వారా దాదాపుగా 3లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు వున్నాయన్నారు.చిక్కిలు తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేసి, సొంత పరిశ్రమలో నాశిరకం చిక్కిలు తయారుచేస్తూ నాసిరకం పోషకాలు అందిస్తూ చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.ఐసిడిస్ శాఖలో పనిచేస్తున్న అధికారులను గుప్పెట్లో పెట్టుకొని ఎక్కడైనా చిన్న తప్పిదలు జరిగిన, వారి నుంచి భారీగా వసూలు చేస్తూ కోట్లకు పండగలేత్తరన్నారు. ఈ అవినీతి అధికారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు జగదీష్ అనిల్,పిఎస్యు నాయకులు కేశవ సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17,18 తేదీలలో రామంతపూర్ ప్రభుత్వ హెూమియోపతి వైద్య కళాశాలలో హెూమియోపతి ఎక్స్పో - 2005







**ఉప్పల్, అక్టోబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ రామాంతపూర్ లోని జె.ఎస్.పి.ఎస్ ప్రభుత్వ హెూమియోపతి వైద్య కళాశాలలో ఈ నెల 17, 18వ తేదీలలో హెూమియోపతి ఎక్స్పో-2025 కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ లింగరాజు పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఈ. కృష్ణమూర్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్. పార్థసారథి లతో కలిసి హెూమియోపతి ఎక్స్పో- 2005 పూర్తి వివరాలను వెల్లడించారు.నేటి సమాజంలో ఎంబీబీఎస్ వైపే కాదు అంతకంటే అద్భుతంగా హెూమియోపతి వైద్యం ఉంటుందని ప్రిన్సిపాల్ లింగరాజు తెలియచేశారు.ఈ నెల 17, 18 తేదీలలో ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు నిర్వహించే హెూమియోపతి ఎక్స్పో లో హెూమియోపతి వల్ల ఎన్నో వ్యాధులకు ఉన్న అద్భుతమైన చికిత్స విషయాలు, హెూమియోపతి వైద్యం అభ్యసించడం వలన ప్రజలకు ఉపయోగాలు 9వ, 10వ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలియజేసేందుకే ఈ హెూమియోపతి ఎక్స్పో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు తెలిపారు. హెూమియోపతి కళాశాలలో ఫార్మసీ లో వివిధ వనరుల నుండి మందులు ఎలా తయారు చేయబడతాయో ప్రత్యక్షంగా చూసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు, ఉచిత వైద్య శిబిరం లో వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు చికిత్స అందించడంతోపాటు బీపీ షుగర్ లెవెల్స్ పరిశీలించడంతో విలువైన ఆరోగ్య సలహాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. హెచ్ఐవి అవగాహన పరిశోధన కేంద్రంలో జరుగుతున్న ముఖ్యమైన పరిశోధన గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు.తప్పకుండా ప్రజలు, విద్యార్థులు ఈనెల 17, 18న జరిగే హెూమియోపతి ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొని హెూమియోపతి వలన కలిగే లాభాలను, ఇక్కడ అందిస్తున్న వైద్య విషయాలను, ఇక్కడ జరుగుతున్న పరిశోధనలను తెలుసుకోవాలని ప్రినిపాల్ లింగరాజు తెలియచేశారు.

# పాఠశాలలకు చెస్ బోర్డు వితరణ



**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాలమూరు ఎన్నారై ఫోరం దాతల సహకారంతో మేడిపల్లి యుగేందర్, దొడ్ల శివకుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు కోసం చెస్ బోర్డులను మహిపాల్ రెడ్డి వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ చెస్ మేధస్సును, విభిన్న ఆలోచనలను పెంచుతుంది అని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి మండలస్థాయి, జిల్లాస్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తాము అని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ క్రీడలు అనేది శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాని ఇస్తాయని, క్రీడలు సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయని,చెస్ ఆడడం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ అహ్మద్, వీపనగండ్ల కాంప్లెక్స్ ఇన్చార్జి హెచ్.ఎం. మహేష్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శంకర్ ప్రేమ్ నాయుడు, శ్రీనివాసులు, నిరంజన్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్, శ్రీనివాసులు, సిఆర్పి వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్...







**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన పర్వతగిరి మండల యూత్ అధ్యక్షుడు గొడుగు వినయ్ నానమ్మ గొడుగు లచ్చమ్మ నిన్న అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్....అనంతరం కల్లెడ గ్రామానికి చెందిన మద్దెల శ్రీనివాస్, బాల్లె వెంకటయ్య ఇటివల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసాలకు వెళ్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు...అదే విధంగా నిన్న కల్లెడ గ్రామంలో కురిసిన అకాల వర్షంతో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో శాశ్వత డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టంగా తెలిపారు...ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# శ్మశానం ఏర్పాటు చేయాలి




**నమస్తే హైదరాబాద్** : చా గలమర్రి మండ లం చింతల చెరువు గ్రా మంలో దళితులకు శ్మశానం ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్య దర్శి బాబాఫకృద్దీన, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగరాముడు డిమాండ్ చేశారు. సోమవారం గ్రామస్థులు సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆం దోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చింతల చెరువు గ్రామంలో దళితులకు శ్మశాన వాటిక లేకపోవడంతో మృతి చెందిన వారిని వాగులు, చెట్లు, గుట్ల పక్కన ఖననం చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గ్రామంలో అన్ని కులాల వారికి శ్మశా నాలు ఉన్నాయని, ఒక్క దళితులకే ఇంత వరకు శ్మశానం లేకపో వడం శోచనీయమన్నారు. జిల్లా అధికారులు స్పందించి వెంటనే శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని లేకపోతే పెద్దఎత్తున ఉద్య మాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డీఆర్వో రాము నాయక్కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఏఐవైఎఫ్ నాయకులు మధు, పాములేటి, సీపీఐ నాయకుడు ధనుంజయ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 17న సిద్ధార్థ అకాడమీ నవోన్మేషికోత్సవ్



**నమస్తే హైదరాబాద్** :విజయవాడ కల్చరల్, అక్టోబరు 13 :సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సర్ణోత్సవ సంవత్సర కార్యక్రమంగా అంతర్ రాష్ట్ర విద్యార్థుల తో నవోన్మేషికోత్సవ్ పేరుతో అతిపెద్ద యువసృజనోత్సవ్ ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేశ్, సి.జంపాల, కల్చరల్ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ బి.జయప్రకాష్, ఎం.శివరంజని తెలిపారు. విజయవాడ పీబీ సిద్ధార్థ క ళాశాలలో సోమవారం ఈ సాంస్కృతిక మేళా పోస్టర్ను వారు ఆవిష్కరించారు. కర్ణాటక గాత్రం సోలో, శాస్త్రీయ వాద్యం, బృందగానం, జానపద గేయాలాపన, ఫోక్ గ్రూప్ డాన్స్, శాస్త్రీయ నృత్యం, స్కిట్, మైమ్, మిమిక్రీ అంశాల్లో ఈ సాంస్కృతిక మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు పెద్దమొత్తంలో నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా పాల్గొని ప్రతిభను కనబరచాలని వారు కోరారు.

# ఇవి సమస్యల కాంప్లెక్స్‌లు శిథిలమైన మరుగుదొడ్లు



**నమస్తే హైదరాబాద్ :**అక్టోబరు 13 జిల్లాలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌ల్లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కరువవుతున్నాయి. పాడైన తాగునీటి కుళాయిలు, శిథిలావస్థలో మరుగుదొడ్లు, కూర్చోవడానికి వీల్లేకుండా విరిగిన కుర్చీలు.. తిరగని ఫ్యాన్లతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు వర్షం పడితే చాలు.. కాంప్లెక్స్ ఆవరణ చుట్టూ నీరు నిలిచి.. మురుగు కంపుతో నరకయాతన పడుతున్నారు. జిల్లాకేంద్రమైన శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. కాంప్లెక్స్ ఆవరణలో రోడ్లు పాడైపోయాయి. మురుగునీరు, చెత్తతో అపరిశుభ్రంగా మారింది. వర్షం కురిస్తే కాంప్లెక్స్ ఆవరణ చుట్టూ అడుగున్నరకుపైగా నీరు నిలిచిపోతుంది. కాలువల్లో మురుగునీరు సైతం వరదనీటితో కలిసి ప్రయాణికులకు మరింత ఇబ్బంది కలుగజేస్తోంది. కాంప్లెక్స్ ఆవరణలో చాలా కుర్చీలు, ఫ్యాన్లు పాడైపోయాయి. మరుగుదొడ్లు శుభ్రంగా లేవు. ప్రయాణికుల మధ్యనే శునకాలు తిరుగుతూ.. సేదతీరుతున్నాయి. ఔట్‌గేటు వద్ద వ్యాపారులు బళ్లపై పండ్లు విక్రయించడంతో బస్సులు రాకపోకల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

శ్రీకాకుళం తర్వాత నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ నిత్యం ప్రయాణికులతో కళకళలాడుతుంది. ఈ కాంప్లెక్స్ నుంచి విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ వంటి ప్రాంతాలతోపాటు జిల్లాలో రూరల్ ప్రాంతాలకు కూడా అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. రోజుకు సరాసరి 2వేల మంది ప్రయాణిస్తుంటారు. కాగా కాంప్లెక్స్‌లో చాలా కుర్చీలు పాడై.. కూర్చోవడానికి వీల్లేకుండా పోయాయి. మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షం కురిస్తే మరుగుదొడ్ల పైనుంచి నీరు కారుతుంది. పురుషుల మరుగుదొడ్లకు తలుపులు ఊడిపోయాయి. తాగునీటి కుళాయి వద్ద అపారిశుధ్యం కనిపిస్తోంది. ఇక షాపుల్లో ఎక్కువగా నాన్ బ్రాండ్ శీతల పానీయాలు అధిక ధరకు విక్రయించి ప్రయాణికులను దోచుకుంటున్నారు. ఇటీవల ఆర్టీసీ ఆవరణలో దుకాణాలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు నిల్చోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తోంది.

పలాస ఆర్టీసీ కాంప్లెక్స్‌లోనూ మౌలిక సదుపాయాలు లేవు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేక దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. కాంప్లెక్స్ ఆవరణ చుట్టూ అపారిశుధ్యమే. ఇటీవల కురిసిన వర్షానికి వరదనీరు చేరడంతో కాంప్లెక్స్‌కు వెళ్లే మార్గం లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పలాస కన్నా.. కాశీబుగ్గలోని మునిసిపల్ బస్ కాంప్లెక్స్ నుంచే అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. పలాస కాంప్లెక్స్‌ను ఆధునికీకరించి.. సౌకర్యాలు కల్పిస్తే ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

ఇచ్ఛాపురం కాంప్లెక్స్‌లో ప్రయాణికులు కూర్చొనేందుకు కుర్చీలు కానీ, తాగేందుకు నీటి సౌకర్యం కానీ లేదు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా పట్టించుకునేవారు లేరు. కాంప్లెక్స్ చుట్టూ ప్రహరీ లేక.. ముళ్లపొదలతో నిండిపోయింది. కాంప్లెక్స్ ఆవరణలో రోడ్డు గతుకులమయంగా దర్శనమిస్తోంది. ప్రధానంగా వర్షాలు పడితే.. నీరు నిల్వ ఉండిపోవడంతో ప్రయాణికులు బస్సులు ఎక్కేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం వర్షం కురవగా.. కాంప్లెక్స్‌లో ఆవరణలో వరదనీటితో అవస్థలు పడ్డారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. కాంప్లెక్స్‌ల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని వేడుకుంటున్నారు.

సౌకర్యాలు కల్పించాలి

నరసన్నపేట నుంచి ఇతర ప్రాంతాలకు తరుచూ ప్రయాణిస్తాం. కాంప్లెక్స్‌లో కనీస సౌకర్యాలు సరిగా లేవు. మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. తాగునీటి వ్యవస్థ బాగా లేదు. బస్సులు వచ్చే సమాచారం తెలిపే మైకులు లేవు. వర్షం కురిసే సమయంలో మరింత ఇబ్బందులు పడుతున్నాం. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి.

– శ్రీకాంత్, సంతబొమ్మాళి

కుర్చీలు ఏర్పాటు చేయాలి నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మరుగుదొడ్లు సరిగా పనిచేయవు. వర్షంపడితే పై నుంచి నీరు కారుతుంది. బస్సులు వచ్చేవరకు కూర్చొనేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలి.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**నమస్తే హైదరాబాద్** కంభం పట్టణంలో సోమవారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ భవనంపై సెంట్రింగ్ పని చేస్తుండగా, 11 కెవి విద్యుత్ వైరుకు బైండింగ్ వైరు తగలడంతో పోరుమామిళ్లపల్లె గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పెద్ద గురువయ్య భవనం పైనుంచి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైన అతన్ని కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు....

# చెరువులు, వాగులు, కాలువలు వ్యవసాయానికి ప్రాణాధారాలు ఎమ్మెల్యే నాగరాజు...

- చెరువులు, కుంటలు, కెనాల్ పూడిక తీయుటకు కావలసిన నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటా...
- వడ్లకొండ గ్రామ చెరువు కట్టను బలోపేతం చేయుటకు మరియు కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు..
- సాగునీటి వనరుల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నాగరాజు గారు....









**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరా చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించడమే ప్రధాన లక్ష్యంగా నేడు హన్మకొండ ఆర్ %డ% బీ గెస్ట్ హౌస్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోనీ ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...

అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ:-...

"నియోజకవర్గంలో సాగునీటి వనరుల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, మరియు సేద్యానికి అవసరమైన నీటి సరఫరా సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని" అధికారులను ఆదేశించారు.

అలాగే ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచిస్తూ, ప్రతి చెరువు, కుంట, వాగు పటమును సక్రమంగా అప్‌డేట్ చేసి, రాబోయే వర్షాకాలానికి ముందే మరమ్మతు పనులు పూర్తి చేయాలని అన్నారు.

ఇరిగేషన్ వ్యవస్థ బలోపేతం అయితేనే రైతు బలపడతాడు. కాబట్టి ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. చివరగా, ప్రజల భాగస్వామ్యంతో నీటి వనరులను కాపాడి, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.

చెరువులు, వాగులు, కాలువలు వ్యవసాయానికి ప్రాణాధారలు. అవి సక్రమంగా సంరక్షించబడితేనే రైతు సుఖంగా ఉంటాడు. ప్రతి చెరువును శిఖం భూముల వరకు సర్వే చేయించి ఎటువంటి అక్రమ ఆక్రమణలు ఉండకుండా చూడాలి. వర్షాకాలం కారణంగా ఎక్కడైనా గేట్లు దెబ్బతిన్నా, కాలువలు తెగిపోయినా తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలనీ. రైతులకు నీటి సరఫరా అంతరాయం కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి,అని సూచించారు.

తదుపరి ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ప్రదేశిక పర్యటనలు నిర్వహించి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఆదేశించారు.

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వడ్లకొండ గ్రామ చెరువు కట్టను బలోపేతం చేయుటకు మరియు కేబుల్ బ్రిడ్జి నిర్మాణం అవసరమని స్థానిక ప్రజలు సూచించడంతో, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి, వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా, చెరువులు, కుంటలు, కెనాల్ పూడిక తీయుటకు కావలసిన నిధులు కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.

ప్రత్యేకంగా డీ%-%8, డీ%-%9 కెనాల్ కింద ఉన్న గ్రామాలకు నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, పూడిక తీయుట పనులను వేగవంతం చేసి రైతుల చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఎవరికైనా చెరువులు, కుంటలు లేదా కెనాళ్లపై కబ్జా చేసి అడ్డంకులు సృష్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కూడా ఎమ్మెల్యే హెచ్చరించారు. అధికారులు ఇలాంటి అక్రమాలపై నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు..

ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఈఈ, డిఇలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.....

# ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంఘటన శ్రియన్ అభియాన్ పార్టీ పునర్నిర్మాణానికి మొదటి అడుగు..

**పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ తెలిపిన ఏఐసిసి అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్..**

**బి ఆర్ ఎస్ కా డొఖా కార్డ్ ను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలన్న ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు...**










**నమస్తే హైదరాబాద్ :** పారదర్శకత,నిబద్ధత మరియు సామర్థ్యం ,కార్యకర్తల అభిమానం కలిగిన వారికే సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీలో ఉంటుందని వరంగల్ , హన్మకొండ జిల్లాల ఏఐసీసీ అబ్దర్వర్ నవజ్యోతి పట్నాయక్ అన్నారు.సోమవారం రోజున హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...

ఏఐసీసీ అబ్దర్వర్ నవజ్యోతి పట్నాయక్ మాట్లాడుతూ:-....

ఈ అభియాన్ ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలను (డీ సీ సీ లను) బలోపేతం చేయడం కోసం. జిల్లా అధ్యక్షుల ఎంపిక విధానంలో పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా పునఃసంఘటనా కార్యక్రమం చేపడుతున్నాం అని ఆయన వెల్లడించారు. డీ సీ సీ అధ్యక్షులను ఎంపిక చేసే క్రమంలో పార్టీ కార్యకర్తలు, మాజీ పదవిదారులు, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, సివిల్ సొసైటీ సభ్యులు,సీనియర్ నాయకుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ అభియాన్ ద్వారా అధికారం కేవలం కొంతమందికి మాత్రమే పరిమితం కాకుండా, ఎస్ సి, ఎస్ టీ, ఓ బీ సీ, మైనారిటీలు, మహిళలు, యువత వంటి అన్ని వర్గాలకు నాయకత్వావకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయవచ్చునని . వినయంతో, దూరదృష్టితో, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకులను మీరు సూచించండి. పార్టీ పునర్నిర్మాణంలో మీ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు.

నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ప్రతి నియోజకవర్గ ముఖ్య నేతలతో సంప్రదింపులు చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-

ఈ నెల 17వ తేదీన ఉదయం 10:00 గం.లకు హన్మకొండ డిసిసి భవన్ నందు ఎఐసిసి అబ్జర్వర్ నవ జ్యోతి పట్నాయక్ అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులతో ముఖ్య నేతలతో నూతనంగా డిసిసి అధ్యక్షుల నియామకం సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించబడును. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలందరూ ఇటీవల డిసిసి భవన్ లో విడుదల చేసిన బీ ఆర్ ఎస్ కా డొఖా కార్డ్ ను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు....

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ వి శ్రీనివాస్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ , జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షులు జన్నపురెడ్డి ఋగ్వేద్ రెడ్డ్, హన్మకొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# సోలేట్ ఇంటర్నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు పొందిన డాక్టర్ దేవీ వర ప్రసాద్

**నమస్తే హైదరాబాద్ :** క్రమశిక్షణ,పట్టుదల, సాధించాలనే తపన,ధృడ సంకల్పం ఆయనకు వెన్నంటి ఉండే సుగుణాలు. వాటిని ఆధారం చేసుకొని, స్థానిక ఉన్నతాధికారుల సహకారంతో అత్యుత్తమ ప్రతిభా పాఠవాలు కలిగిన క్రీడాకారులను తీర్చి దిద్దిన నేపథ్యంలో ఆయనకు ఏకంగా సోలేట్ అంతర్జాతీయ డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయుడు -2025 ను అందుకున్నారు. ఆయన ఎవరో కాదు ఒంగోలు పట్టణంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ ఇమ్మడిశెట్టి. దేవీ వర ప్రసాద్. గత 20సంవత్సరాల కాలం నుండి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ లలో వివిధ హోదాలలో పని చేసిన డాక్టర్ దేవీ ప్రసాద్ తన కేరిర్ నందు అత్యుత్తమ క్రీడాకారులనే కాకుండా అనేక మంది వ్యాయామ ఉపాధ్యాయులను తీర్చి దిద్దారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల నియామకాలలో ఆయన శిష్యులు ఏకంగా 11మంది ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపిక అయ్యారు. అంతే కాకుండా ఇటీవల ఆంధ్ర కేసరి యూనివర్సిటీ తరుపున జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో పాల్గొని, ఒకరు బంగారు పతకం, మరొకరు వెండి పతకాన్ని సాధించి ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రతిష్టను జాతీయ స్థాయిలో ఇనుమడింప జేశారు.ఆయన సాధించిన విజయాలు, ఆయన తన కెరీర్ నందు చేపట్టిన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకున్న సోలేట్ ఇంటర్నేషనల్ డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ టీచర్ అవార్డ్స్ -2025 కమిటీ అధ్యక్షులు డాక్టర్ బిసిడిఎన్ ప్రసాద్, కార్యదర్శి టి. క్రాంతి కుమార్ తదితరులు ఈ సంవత్సరం బెస్ట్ టీచర్ అవార్డుకు డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ ను ఎంపిక చేయగా, సోమవారం ఉదయం విజయవాడ లోని హోటల్ మినెర్వా గ్రాండ్ నందు జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ విజయ




భాస్కర్, ఏ.ఐ.సి.టి. ఈ అనువదిని సి.ఈ.ఓ డాక్టర్ బి. చంద్ర శేఖర్ తదితరుల చేతుల మీదుగా ఆయన అందు కున్నారు.ఈ సమావేశానికి సోలేట్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ బిసిడిఎన్ ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏఐసిటిఈ సి.ఈ.ఓ డాక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు పనిచేస్తూ అనేక మంది క్రీడాకారులను జాతీయ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన డాక్టర్ దేవీ ప్రసాద్ ఎంపిక కావడం హర్షించదగిన విషయమని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ప్రొఫెసర్ కు ఉన్న అర్హతలు డాక్టర్ దేవీ వర ప్రసాద్ కు ఉన్నాయని, అయితే ఆయన ఇప్పటికీ కూడా సహాయ ఆచార్యునిగా పని చేస్తున్నారని మట్టిలో మాణిక్యం లాంటి విద్యాధికుడైన డాక్టర్ దేవీ వర ప్రసాద్ ను తమ సంస్థ కమిటీ ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన మరొక విశిష్ట అతిధి, ఏపి ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్. విజయ భాస్కర్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఎంతో క్రమ శిక్షణతో పనిచేసి తన కెరీర్ లో 23 మంది స్కాలర్లకు పిహెచ్.డి పర్యవేక్షకునిగా వ్యవహరించి వారందరికీ డాక్టరేట్ డిగ్రీలు అవార్డు కావడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా ఎన్నో, ఎన్నెన్నో జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొని 60కి పైగా ఆర్టికల్స్ అందించారని, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం లోనే కాకుండా మేనేజ్మెంట్ విభాగంలో కూడా డాక్టర్ దేవీ ప్రసాద్ పిహెచ్.డి పూర్తి చేసి మంచి ఘనత సాధించారని, భారతావనికి వివిధ క్రీడల్లో 5మంది అంతర్జాతీయ క్రీడాకారులను అందించి క్రీడా శిక్షణలో ఆయనకు ఉన్న సత్తా ఏమిటో చాటుకున్నారని ప్రొఫెసర్ విజయ భాస్కర్ ప్రత్యేక కితాబు ఇచ్చారు. శాఖాపరంగా ఎంతో మంది యువతీ యువకులను ఉత్తమ క్రీడాకారులుగా, వ్యాయామోపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఘనత డాక్టర్ దేవీ ప్రసాద్ కు దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో విజయవాడ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కే.సుమలత, యూ.ఎస్.ఏ నందు గల అలాబామా యూనివర్సిటీ హెమటోలాజి విభాగం హెడ్ డాక్టర్ జి. పూర్ణచంద్ర నాగరాజు లతో పాటు అనేక మంది విద్యా వేత్తలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సోలేట్ సంస్థ డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ అంతర్జాతీయ ఉపాధ్యాయ అవార్డు - 2025 అవార్డును అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని అవార్డు గ్రహీత డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ ను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, వెలుగోలు.కాశీ విశ్వనాధ్, తదితరులు అభినందనలను తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన డాక్టర్ అశోక్ కుమార్




- ప్రజల ప్రాణాలతో చెలగాటమారతారా
- మా పార్టీలో నుంచి మీ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలు మీ కోవర్టులు కాదా
- మేం అధికారంలోకి వచ్చాక లెక్క తెలుస్తాం

**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలో రాష్ట్ర వైయస్సార్ పార్టీ పిలుపుమేరకు సోమవారం నూతన సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కల్తీ మద్యంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. తొలుత స్థానిక బంగ్లా రోడ్డు నందు డాక్టర్ అశోక్ కుమార్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన ర్యాలీని నిర్వహించారు. తోపుడు బండిమీద మద్యం సీసాలు పెట్టి వినూత్నంగా నిరసన తెలియజేశారు. అనంతరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్దకు ర్యాలీగా వెళ్లారు. నకిలీ మద్యంపై ఎక్సైజ్ ఇంచార్జ్ సీఐ హర్షవర్ధన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ నకిలీ మద్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమపై అబాండాలు వేస్తున్నాడని అన్నారు. మా పార్టీ నుంచి మీ పార్టీలోకి చేరిన ఎమ్మెల్యేలు మీ కోవర్టులు కాదా అని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా వైయస్సార్ పార్టీ నుంచి టిడిపిలోకి వచ్చాడని పరోక్షంగా విమర్శించారు. ప్రతి ఊరిలో బడి ఉందో లేదో కానీ మద్యం దుకాణాలు విచ్చలవిడిగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. నకిలీ మద్యంతో ప్రాణాలు కోల్పోతున్నారని మహిళలు తమ భర్తలను మద్యానికి దూరంగా ఉంచి జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. మా వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చాక మద్యం లెక్క తేలుస్తామని డాక్టర్ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ఆయా విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజ్ఞాన భారతి విద్యార్థుల విజయకేతనం



**నమస్తే హైదరాబాద్ :** :బాపట్ల జిల్లా చీరాల వుడ్ నగర్ లోని విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు.డివిజనల్ స్థాయి క్రీడా పోటీలలో మెరిసిన ప్రతిభావంతులుఅక్టోబర్ 8, 9, 10 తేదీలలో నిర్వహించిన డివిజనల్ స్థాయి క్రీడా పోటీలలో విజ్ఞాన భారతి విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. అథ్లెటిక్స్ విభాగంలో బాలబాలికలు తమ ప్రతిభను చాటగా జావెలిన్ త్రో, షాట్‌పుట్ విభాగాల్లో: పి. అనూష, డి. నాగ చిట్టిబాబు చెస్ విభాగంలో: ఏ. సింధూర, జువాస్ ఖో-ఖో విభాగంలో: పి. అన్విత, డి. ఖ్యాతి, డి. శ్రీజన్య జిల్లా స్థాయికి ఎంపికయ్యారు ఈ సందర్భంలో పి.ఈ.టి. మస్తాన్ రావు, వీరారెడ్డి, అనూష, రాజా, శ్రావణి విద్యార్థుల శిక్షణలో ముఖ్య పాత్ర పోషించారు. ఎంపికైన విద్యార్థులను స్కూల్.డైరెక్టర్. టి.భూపేంద్ర..బ్రహ్మయ్య,..ప్రకాశ్.. ప్రిన్సిపాల్ షేక్ కరీముల్లా. విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో రాణించాలని ఆశీర్వదించారు


# ఉప్పొంగిన అభిమానం నడిగడ్డ, నాగేంద్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జవ్వాది పుట్టినరోజు వేడుకలు






**నమస్తే హైదరాబాద్ :** మార్నింగ్ స్టార్స్ అధినేత జవ్వాది సతీష్ పుట్టినరోజు సందర్భంగా పెదకూరపాడు గ్రామంలో సోమవారం నడిగడ్డ, నాగేంద్ర యూత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అభిమానులు భారీ కేక్ కట్ చేసే ముందుగా సతీష్ కి శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే పెద్ద మనసుతో సేవా కార్యక్రమాలు చేస్తున్న సతీష్ కుటుంబం బాగుండాలని, వారి వ్యాపారం అంచలంచలగా ఎదగాలని, ఆ భగవంతుడు సతీష్ గారికి నిండా నూరేళు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నిజంగా దానకర్ణుడే జవ్వాది సతీష్



**నమస్తే హైదరాబాద్ :** నిజంగా దాన కర్ణుడేనని జవ్వాది సతీష్ ఆయన ద్వారా లబ్ధి పొందిన పెదకూరపాడు గ్రామంలోని పలువురు అభిప్రాయపడ్డారు ఎందుకంటే మంచి ఆపద సమయంలో ఆయన వారికి చేయూతనందించారు ఇచ్చింది 2000, 3000 కాదు వీటికి ఐదు రెట్లు రెట్టింపు మొట్టమొదటగా గ్రామంలోని ముస్లిం కాలనీకి చెందిన కుత్తే జానీ గ్యాస్ పొయ్యిలు రిపేర్లు చేసే సలాం తండ్రి యాక్సిడెంట్లో అనారోగ్యానికి గురై మంచం పట్టారు విలేకరుల ద్వారా విషయం తెలుసుకున్న జవ్వాది 40 వేల రూపాయల ఖరీదు చేసే వైద్య పరికరాలు జానీ కోరిక నిమిత్తం పార్టీలకతీతంగా అందించారు ఇప్పటికి జానీ బతికాడంటే జవ్వాది ఒక కారణం అలాగే గ్రామంలో ఎంతోమంది తెలియకుండా సహాయం చేసి పేరు బయటికి చెప్పొద్దని ఆయన చెప్పిన సందర్భాలు ఎన్నో క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు భార్య చేయి విరిగి హాస్పిటల్లో ఉంటే ఉన్న కొద్దిపాటి పరిచయంతో కోటేశ్వరావు ఫోన్ చేస్తే ఎందుకు ఏంటి అనే క్వశ్చన్స్ అడగకుండా ఒక ఫోన్ కాల్తో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ఊరట కల్పించిన వ్యక్తి విశ్వాసం చూపించిన వారిని మర్చిపోకూడదు బయటకు చెప్పుకొని నలుగురికి తెలియపరచాలి ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆయన కుటుంబం నిండా నూరేళ్లు అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆయన ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు కోరుకుంటున్నారు

# వర్షాలతో మరింత అధ్వానం అడుగడుగునా గోతులు



**నమస్తే హైదరాబాద్ :** కుక్కునూరు, అక్టోబరు 13 కుక్కు నూరు%-%భద్రాచలం, కుక్కునూరు %-% అశ్వారావుపేట ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి మళ్లీ గోతులమయంగా మారింది. రహదారిపై గుంతల్లో వర్షపు నీరు చేరి వాహనాన్ని ముందుకు నడపలేని పరిస్థితి ఏర్పడింది. పదేళ్లుగా ఈ రహదారిపై ప్రజలు నరకం చూశారు. తిరిగి అదే పరిస్థితి నెలకొంది. గతేడాది నుంచి ఈ రహదారి పనులు ప్రారంభమైనా ఇప్పటికీ పూర్తి కాలే దు. పనులు పూర్తయిన చోట మళ్లీ గుంతలు పడ్డాయి. కుక్కునూరు, వేలేరుపాడు ప్రజలు తెలంగాణలోని భద్రాచలం, అశ్వారావుపేట ఇతర ప్రాంతాలకు ఈ ప్రధాన రహదారిపై నిత్యం ప్రయాణిస్తుంటారు. వైసీ పీ హయాంలో అధ్వానంగా మారిన 40 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి దాదాపు రూ.36 కోట్ల నిధులు మంజూరు చేశారు. కాంట్రాక్టరు 8 కిలోమీటర్లు పను లు చేసిన అనంతరం బిల్లులు రాకపోవడంతో పనులు చేయలేదు. అనంతరం కూటమి ప్రభుత్వం పనులు చేపట్టి సింగిల్ లేయర్ తారు పనులు పూర్తయ్యాయి. బిల్లు చెల్లింపులో జాప్యంతో సెకండ్ లేయర్ తారు పనులు జరగలేదు. అధిక వర్షాలతో గోతులు పడ్డాయి. దీనిపై ఆర్‌అండ్‌బీ డీఈ హరికృష్ణ మాట్లాడుతూ బిల్లు చెల్లింపులో జాప్యం వాస్తవమే. నవంబర్ నుంచి రహదారి పనులు మొదలవుతాయని తెలిపారు.నిధులున్నా కదలని పనులు.. మొగల్తూరు, అక్టోబరు 13ప్రభుత్వా లు మారినా రహదారి నిర్మాణానికి మోక్షం లేదు. మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్ నుంచి భీమవరం మండలం వెంప గ్రామం వరకూ ఐదు కిలో మీటర్ల ఆర్‌అండ్‌బి రహదారికి 2020 నవంబరులో వైసీపీ ప్రభుత్వం రూ.12.64 కోట్లు మంజూరు చేసింది. మొ గల్తూరు గాంధీబొమ్మల సెంటర్ నుంచి వెంప వంతెన వరకూ 5.200 కిలో మీటర్ల రహదారి వెడల్పు చేయ డం, నిర్మాణ పనులు నోచుకోకపోవడంతో శంకుస్థాప నకే పరిమితమైంది. రహదారి పెద్ద గోతులు మారి చినుకు పడితే గోతులు నీటితో నిండి ప్రయాణం నరకంగా మారింది. మొగల్తూరు పంచాయతీ పేట పల్లం, పెద్దగొల్లగూడెం, పడమటిపాలెం, నక్కావారి పాలెం, గోగులమ్మపేట, కొత్తపాలెం గ్రామస్తులతో పా టు మొగల్తూరులోని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్య, వైద్య అవసరాలకు జిల్లా కేంద్రం కోసం భీమవరం వెళ్లడానికి తిప్పలు తప్పడం లేదు.కాంట్రాక్టు రద్దుకు సిఫారసు మొగల్తూరు%-%వెంప రహదారి నిర్మాణం పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయకపో వడంతో కాంట్రాక్టు రద్దుచేయాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్టు ఆర్‌అండ్‌బి అధికారులు తెలిపారు. యుద్ధప్రాతిపదికన రహదారి నిర్మాణం పూర్తి చేయా లని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామీణ రోడ్లు అధ్వానం ఏలూరు రూరల్, అక్టోబరు 13 : భారీ వర్షాలతో గ్రామీణ రహదారులు అధ్వానంగా తయార య్యాయి. పల్లె ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏలూరు రూరల్ మండలం జాలిపూడి ప్రధాన రహదారి అస్తవ్యస్తమైంది. తారు తుడిచి పెట్టుకు పోయి కంకర తేలింది. గుంతల్లో వర్షపునీరు చేరి ఎక్కడ గుంత ఉందో గుర్తించలేక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేస్తే రాకపోకలకు సౌలభ్యంగా మారుతుందంటున్నారు. కామవరపుకోట మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షాలకు గ్రామీణ అంతర్గత రహదారులు ఛిద్రమయ్యాయి. రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారులను అభివృద్ధి చేయాలని, కనీసం గోతులను పూడ్చాలని గ్రామీన ప్రజలు కోరుతున్నారు. వర్షం కురిస్తే అడుగు పెట్టలేంఆకివీడు రూరల్, అక్టోబరు 13: వర్షం కురిస్తే తాళ్లకోడు కాలనీవాసులు అడుగు బయట పెట్టలేని పరిస్థితి. మండలంలోని ఆకివీడు, కుప్పన పూడి, అజ్జమూరు, దుంపగడప, కోళ్లపర్రు, కళింగ పాలెం గ్రామాల ప్రజలకు తాళ్లకోడులోని 74 ఎకరాల్లో ఇంటి స్థలాలు కేటాయించారు. మౌలిక వసతులు కల్పించకుండానే గత ప్రభుత్వం ఒత్తిడితో ఇళ్లు నిర్మించుకునేలా చేసింది. అక్కడ పరిస్థితి దయనీయం గా ఉంది. వర్షం కురిస్తే అడగు బయట పెట్టలేనం తగా రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి. వాహ నాలు వెళితే గాడులు పడుతున్నాయి. మురుగునీరు, వర్షం నీరు వెళ్లేందుకు కచ్చా డ్రెయిన్లు కూడా లేకపోవడంతో పరిస్థితి మరింత దుర్భరంగా ఉ ందని, చీకటి పడితే దోమలు విజృంభిస్తున్నాయని వాపోతు న్నారు. చీకటి పడేలోపు ఇంటికి చేరకుంటే ఎక్కడైనా ఉండిపోవాల్సిందే. ఉపాదిహామీ పథకంతోనైనా కచ్చా డ్రెయిన్లు తవ్వి మురుగునీరు బయటకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రోడ్లు త్వరితగతిన నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్రంలో పండుగ

**నమస్తే హైదరాబాద్ :** హిందూపురం, అక్టోబరు 13: జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్రం పండగ జరుపుకుందని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. జీఎస్టీ 2.0 పేరిట హిందూపురం చిన్నమార్కెట్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు సోమవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. వేలాది మంది మహిళలు, విద్యార్థులు ర్యాలీలో భాగస్వాములయ్యారు. అంతకు మునుపు బట్టల దుకాణం, కిరాణం దుకాణం, ఐరన మార్ట్‌లోకి వెళ్లి జీఎస్టీ తగ్గింపు తరువాత వ్యాపారులకు, వినియోగదారులకు మేలు జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న ఓ మెడికల్ షాపులో మందులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులకు జీఎస్టీ తగ్గింపు ఫలాల గురించి ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గించడంతో అందరికంటే ఎక్కువగా రోగులకు మేలు జరుగుతోందని అన్నారు. క్యాన్సర్ ఆసుపత్రి చైర్మనగా.. క్యాన్సర్ మందులపై జీఎస్టీని తొలగించడాన్ని హర్షిస్తున్నానన్నారు. గతంలో పలురకాల పన్నులు ఉండేవని, ఎన్డీఏ ప్రభుత్వం వాటన్నింటిని ఒకే గూటికి తెచ్చి, జీఎస్టీగా మార్చిందని అన్నారు. జీఎస్టీ వల్ల ప్రభుత్వ ఆదాయం పెరిగిందని, ఆ ఫలాలను ప్రస్తుతం ప్రజలకు పంచుతున్నారని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల నష్టం జరుగుతోందని, అయినా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతోందని అన్నారు.


బాలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి.. హిందూపురం మండలం కె బసవనపల్లి వద్ద తారు రోడ్డును ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఆయన తిరిగి వెళ్లేందుకు వాహనం ఎక్కుతుండగా.. అభిమానులు 'బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి' అని ప్లకార్డులు ప్రదర్శించారు. పార్టీకి 40 ఏళ్లుగా సేవ చేస్తున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించి బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాటిని చూసిన బాలకృష్ణ.. నవ్వుతూ వాహనమెక్కి ముందుకు కదిలారు.

# రాయుడి తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువలేనివి జూనియర్ కోడెల

**నమస్తే హైదరాబాద్ :** స్వర్గీయ రాయిడి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్, మాజీ మునుసుబు,కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ ఘననివాళి బిసత్తెనపల్లి నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, తొండపి గ్రామం మాజీ సర్పంచ్, మాజీ మునుసుబు, రాయిడి వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కోడెల శివరాం రాష్ట్ర తెదేపా ప్రధాన కార్యదర్శి సోమవారం అన్నారు . రాయిడి వెంకటేశ్వర్లు 33వ వర్ధంతి సందర్భంగా రాయిడి చేసిన సేవలు పార్టీ మర్చిపోనవి తెలియజేశారు ఎంతో కష్టపడి చివరకు ప్రాణాలు సైతం లెక్క చేయక పార్టీ కోసం అహర్నిశలో నిలబడిన వ్యక్తి గా రాయుడు వెంకటేశ్వర్లు నియోజకవర్గం లో నిలిచారన్నారు అటువంటి నాయకులు తెలుగుదేశం పార్టీలో ఉ ఒడడం, అలాంటి మహనీయుల ఎంతో మంది ఉన్న పార్టీలో నేడు మనం అందరం పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు . రాయిడి వెంకటేశ్వర్లు వంటి ఎంతో మంది నాయకులు నేటితరం కార్యకర్తలకు ఆదర్శంగా తీసుకోవాలన్నారు అటువంటి నాయకులు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటారని పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరం ఆయన సేవలను స్మరించుకోవాలని జూనియర్ కోడెల తెలిపారు



# సినిమా



## హీరో నార్నే నితిన్ పెళ్లి..

### బామ్మర్దికి అద్దిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన ఎన్టీఆర్..

గతేడాది నవంబర్ లో నిశ్చితార్థం చేసుకున్న నార్నే నితిన్- శివానీ అక్టోబర్ 10న పెళ్లిపీటలెక్కారు. అక్టోబర్ 10 రాత్రి హైదరాబాద్ శివారులోని శంకర్ పల్లిలో జరిగిన ఈ పెళ్లి వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఎన్టీఆర్, లక్ష్మీ ప్రణతి, కల్యాణ్ రామ్, దగ్గుబాటి వెంకటేష్, రానా, సురేశ్ బాబు, రాజీవ్ కనకాల తదిరులు నితిన్ పెళ్లి వేడుకలో సందడి చేశారు. నార్నే నితిన్ పెళ్లి వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట బాగా వైరలయ్యాయి. కాగా తన బామ్మర్ది పెళ్లి ఏర్పాట్లను జూనియర్ ఎన్టీఆర్ దగ్గరుండి మరీ చూసుకున్నాడట. అంతేకాదు నార్నే నితిన్ కు పెళ్లి కానుకగా ఒక సర్ ప్రైజ్ గిఫ్ట్ కూడా ప్లాన్ చేశాడని టాక్ వినిపిస్తోంది. ఒక లగ్జరీ కారును నార్నేనితిన్- శివానీ దంపతులకు పెళ్లి కానుకగా ఇవ్వబోతున్నాడట. ఇందులో నిజమెంతుంతో తెలియదు కానీ ప్రస్తుతం ఈ వార్త నెట్టింట బాగా వైరలవుతోంది. కాగా నార్నే నితిన్ పెళ్లిలో ఎన్టీఆర్ ఫ్యామిలీ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ముఖ్యంగా ఎన్టీఆర్ తనయులు అభయ్, భార్గవ్‌ల సందడి మాములుగా లేదు.ప్రముఖ బిజినెస్ మ్యాన్ నార్నె శ్రీనివాసరావు కుమారుడే నార్నె నితిన్. ఎన్టీఆర్ లక్ష్మీ ప్రణతికి సోదరుడు. 2023లో 'మ్యాడ్' సినిమాతో ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత ఆయ్ సినిమాతో మరో హిట్ కొట్టాడు. ఇక ఈ ఏడాది 'మ్యాడ్ స్క్వేర్'తో హ్యాట్రిక్ విజయాలు సొంతం చేసుకున్నాడు. ఇక ఎన్టీఆర్ విషయానికి వస్తే.. ఇటీవలే వార్ 2 సినిమాతో అభిమానుల ముందుకు వచ్చాడు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగులో బిజీగా ఉంటున్నాడు. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటిస్తోంది. దీనికి డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉంది.





## అంజీర్ పండ్ల అసలు రహస్యం తెలిస్తే ఎగిరి గంతేస్తారు..!

ఆరోగ్యానికి మేలు చేసే అంజీర్ పండ్లకు పురాతన కాలం నుంచి ఆయుర్వేదంలో విశిష్ట స్థానం ఉంది. వీటిల్లోని పోషకాలు ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషించడమే అందుకు కారణం. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తినడం వల్ల జీర్ణక్రియ పెరుగుతుంది. రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. పురుషుల సంతానోత్పత్తి సమస్యలను సైతం నివారిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇంకా ఎన్నెన్ని లాభాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది

అంజీర్ పండ్లలో అధిక స్థాయిలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగులు శుభ్రంగా ఉంటాయి.

గుండె రక్షణ రక్షణ

అంజీర్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రిస్తాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.రక్తంలో చక్కెర నియంత్రణ అంజీర్ ఆకుల రసం కూడా మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది ఇన్సులిన్ ప్రభావాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

ఎముకలకు బలం

కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం ఉండటం ఎముకలు, దంతాలకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

రోగనిరోధక శక్తి పెంపు

అంజీర్ పండ్లలో విటమిన్ సి, విటమిన్ కె, వివిధ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. అంజీర్ పండ్లలో సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇది అలసటను తొలగించి, శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

రక్త ప్రసరణ మెరుగు

అంజీర్ పండ్లు తినడం వల్ల రక్త ప్రవాహం సాధారణీకరిస్తుంది. లైంగిక అవయవాలకు తగినంత రక్త సరఫరా ఉన్నప్పుడు, అంగస్తంభన నాణ్యత మెరుగుపడుతుంది. సంతానోత్పత్తి పెరుగుతుంది.

యాంటీఆక్సిడెంట్ ప్రభావం

నేటి జీవనశైలిలో కాలుష్యం, ఒత్తిడి, ధూమపానం, ఆల్కహాల్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని కలిగిస్తాయి. ఇది స్పెర్మ్ %ణచీూ% ను దెబ్బతీస్తుంది. అంజీర్ పండ్లలో ఉండే ఫ్లేవనాయిడ్, పాలీఫెనాల్ సమ్మేళనాలు ఈ హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేయడం ద్వారా స్పెర్మ్‌ను రక్షిస్తాయి. తద్వారా పురుషుల సంతానోత్పత్తి సమస్యలు నయమవుతాయి. అంతేకాకుండా అంజీర్ పండ్లు హార్మోన్లను సమతుల్యం చేస్తాయి. అంజీర్ పండ్లలోని ఖనిజాలు, ఫైటోన్యూట్రియెంట్లు పురుష పునరుత్పత్తి హార్మోన్లను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి పునరుత్పత్తి ప్రక్రియను ఆరోగ్యంగా చేస్తాయి.

ఎలా తినాలంటే?

ఎండిన అంజీర్ పండ్లను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయం తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వీటిని స్మూతీస్, సలాడ్లు, పాలతో కూడా కలిపి తినవచ్చు. అయితే వీటిని అధికంగా తీసుకోవడం వల్ల విరేచనాలు అవుతాయి. కాబట్టి వీటిని పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. రోజుకు 2 నుంచి 3 సార్లు తీసుకుంటే సరిపోతుంది.

## రివర్స్ వాకింగ్? ఎప్పుడైనా ట్రై చేశారా?

ఆరోగ్యంగా ఉండటానికి, ప్రజలు ఉదయం లేదా సాయంత్రం నడవడానికి ఇష్టపడతారు.ఇది మీ శరీరానికి అనేక ప్రయోజనాలను మాత్రమే అందించే వ్యాయామం. కానీ, మీరు వెనుకకు నడవడం ద్వారా వ్యాయామం చేసినట్టు ఎలా అవుతుందా..? ఇదేం జోక్ అని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు. కానీ, ఈ రోజుల్లో రివర్స్ వాకింగ్ ఒక ట్రెండ్‌గా మారింది. రివర్స్ వాకింగ్ నిజంగా కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఆ ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.రివర్స్ వాకింగ్ వల్ల కలిగే ప్రయోజనాలు :

రివర్స్ వాకింగ్ లేదా వెనుకకు నడవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ అసాధారణ వ్యాయామం మీ శారీరక, మానసిక ఆరోగ్యం రెండింటిపై సానుకూల ప్రభావాలను చూపుతుందని నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు.రివర్స్ వాకింగ్ కండరాలను బలపరుస్తుంది : రివర్స్ వాకింగ్ వల్ల ముందుకు నడవడం కంటే వివిధ కండరాల సమూహాలను సక్రియం చేస్తుంది. ఇది దూడలు, క్వాడ్‌లు, హామ్ స్ట్రింగ్స్‌పై ఒత్తిడిని కలిగిస్తుంది. వ్యాయామాన్ని సమతుల్యం చేస్తుంది. శరీర కండరాలను టోన్ చేస్తుంది. బలోపేతం చేస్తుంది. ఈ వ్యాయామం అథ్లెట్, ఫిట్‌నెస్ ఔత్సాహికులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

రివర్స్ వాకింగ్ ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది: రివర్స్ వాకింగ్ సమతుల్యత, సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది. వెనుకకు నడవడానికి దృష్, అవగాహన అవసరం. ఇది ప్రోప్రియోసెప్షన్‌ను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ ఏకాగ్రత పడిపోయే భయాన్ని తగ్గిస్తుంది. ప్రజలను మానసికంగా బలంగా చేస్తుంది.

గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ముందుకు నడవడం కంటే వెనుకకు నడవడం వల్ల మీ హృదయ స్పందన రేటు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ వ్యాయామం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేలరీలను వేగంగా బర్న్ చేయడం ద్వారా బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది.

## లండన్ నుంచి ఢిల్లీకి కోహ్లీ.. టీంతోనే కలిసి ఆసీస్ పర్యటనకు..

భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ వారం రోజుల్లో ప్రారంభం కానుంది. దీంతో, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను మళ్లీ మైదానంలో చూడటానికి భారత అభిమానులు ఎదురుచూడటం ముగుస్తుంది. ఈ సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభమవుతుంది. ఢిల్లీ టెస్ట్ తర్వాత టీం ఇండియా ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. టీం ఇండియా ఆస్ట్రేలియా పర్యటన తేదీ ఇప్పటికే నిర్ణయించారు. ఇప్పుడు తేదీ కూడా వెల్లడైంది. ఆసక్తికరంగా, విరాట్ కోహ్లీ యూకే, ఆస్ట్రేలియాకు నేరుగా ప్రయాణించకుండా టీం ఇండియాతో బయలుదేరుతాడు.

వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ తర్వాత, టీం ఇండియా తదుపరి పర్యటన ఆస్ట్రేలియాలో ఉంటుంది. అక్కడ కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ నాయకత్వంలో, జట్టు మొదట మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతుంది. దీని తర్వాత సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ఐదు టీ20లు ఆడతారు. అక్టోబర్ 19న జరిగే వన్డే సిరీస్‌తో ఈ పర్యటన ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ పెర్త్‌లో జరుగుతుంది. అయితే, ఈ పర్యటనలో ప్రధాన దృష్టి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మపై ఉంటుంది. వీరి పునరాగమనం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఢిల్లీకి చేరుకున్న విరాట్ కోహ్లీ..

ఈ ఇద్దరు దిగ్గజాలను ఆస్ట్రేలియాలో మైదానంలో చూసే ముందు, భారత అభిమానులు వారిని వారి స్వదేశంలో చూసే అవకాశం పొందుతారు. నివేదిక ప్రకారం, విరాట్ కోహ్లీ అక్టోబర్ 14వ తేదీ మంగళవారం మధ్యాహ్నం నాటికి ఢిల్లీకి చేరుకుంటాడు. జూన్‌లో టైటిల్ గెలిచినప్పటి నుంచి విరాట్ కోహ్లీ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. బ్రిటన్ రాజధాని లండన్‌లో తన కుటుంబంతో నివసిస్తున్నాడు. అయితే, లండన్ నుంచి ఆస్ట్రేలియాకు నేరుగా ప్రయాణించే బదులు, అతను మొదట ఢిల్లీకి చేరుకుని అక్కడి నుంచి జట్టుతో బయలుదేరుతాడు. కలిసి ఆస్ట్రేలియాకు..

మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా మంగళవారం ఢిల్లీకి చేరుకుంటారు. ఆస్ట్రేలియాకు బయలుదేరే విషయానికొస్తే, అక్టోబర్ 15 బుధవారం భారత జట్టు మొత్తం ఒకే బ్యాచ్‌లో బయలుదేరుతుంది. అయితే, విరాట్, రోహిత్ జట్టుతో సిద్ధం కావడానికి 2-3 రోజులు మాత్రమే సమయం ఉంటుంది. 3-4 నెలల తర్వాత మైదానంలోకి తిరిగి వచ్చిన తర్వాత ఈ ఇద్దరు స్టార్ బ్యాట్స్‌మెన్ అంత ప్రభావవంతంగా ఉంటారా లేదా అనేది చాలా ఆసక్తికరంగా మారింది. వీరి ప్రదర్శనలు సిరీస్ అంతటా అత్యంత చర్చించబడే అంశంగా ఉంటుంది.




## 8 వికెట్లతో ఢిల్లీకా నయా హీరో..

ఢిల్లీ టెస్ట్‌లో భారత్ విజయం వైపు అడుగులు వేస్తోంది. ఐదవ టెస్ట్‌లో భారత జట్టు విజయానికి ఇంకా 58 పరుగులు అవసరం. ఈ మ్యాచ్‌లో మొత్తం ఎనిమిది వికెట్లు తీసి, టీమిండియాను గెలిపించడంలో కుల్దీప్ యాదవ్ కీలక పాత్ర పోషించాడు. కుల్దీప్ యాదవ్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శనతో, కుల్దీప్ యాదవ్ టెస్ట్ సిరీస్‌లో నంబర్ వన్ వికెట్ టేకర్‌గా కూడా నిలిచాడు. ఢిల్లీలో కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ప్రదర్శనపై ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ వ్యాఖ్యానించాడు. ఢిల్లీలో కుల్దీప్ యాదవ్ ఎందుకు విజయం సాధించాడో ఆయన వివరించారు.

తన మణికట్టు ద్వారా ప్రయోజనం పొందిన కుల్దీప్..

ఫిరోజ్ షా కోట్లా మృదువైన పిచ్‌పై కుల్దీప్ యాదవ్ మణికట్టు స్పిన్నర్ కాబట్టి ఇతరులకన్నా ఎక్కువ ప్రయోజనం పొందాడని వాషింగ్టన్ సుందర్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ, వాషింగ్టన్ మాట్లాడుతూ, "అతను చాలా బాగా బౌలింగ్ చేశాడని నేను భావిస్తున్నాను. అతను బ్యాట్స్‌మెన్‌కు కష్టతరమైన ప్రాంతాల్లో బౌలింగ్ చేశాడు. మణికట్టు స్పిన్నర్‌గా ఉండటం కూడా అతనికి ఒక ప్రయోజనాన్ని ఇచ్చింది." వెస్టిండీస్ జట్టు 20 వికెట్లలో 13 వికెట్లను స్పిన్ త్రయం తీసిందని, కుల్దీప్ రెండు ఇన్నింగ్స్‌లలో 55.5 ఓవర్లలో 186 పరుగులకు 8 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ 36 ఓవర్లు బౌలింగ్ చేస్తూ ఒక వికెట్ తీసుకోగా, అనుభవజ్ఞుడైన రవీంద్ర జడేజా మొత్తం 52 ఓవర్లలో 4 వికెట్లు పడగొట్టాడు. ఢిల్లీ టెస్టులో భారత బౌలర్లు 200 ఓవర్లకుపైగా బౌలింగ్ చేశారు. ఇంగ్లాండ్ సిరీస్ వారికి మంచి సన్నాహక అవకాశాన్ని అందించిందని వాషింగ్టన్ విశ్వసిస్తోంది. "ఇంగ్లాండ్ సిరీస్ ఖచ్చితంగా ఐదు రోజులు మైదానంలో ఉండటం ఎలా ఉంటుందో రుచి చూపించింది. ఎందుకంటే, ఇంగ్లాండ్‌లో కూడా, మేం ప్రతి మ్యాచ్‌లో 180-200 ఓవర్లు ఫీల్డింగ్ చేసాం. కాబట్టి, ఇది మాకు కొత్తేమీ కాదు" అని సుందర్ అన్నారు." ఒక విషయం ఖచ్చితంగా ఉంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..